# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024


## కోలాహలంగా మారిన మండిపల్లి భవన్



రాయచోటి ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కార్యాలయానికి నియోజకవర్గంలోని తెలుగు దేశం కార్యకర్తలు అభిమానులు నాయ కులతో కోలాహలంగా మారిన మండిపల్లి భవనం రాముడి వెంటే మేము నడుస్తామంటూ రోజు మండలాల నుంచి భారీగా తెలుగుదేశం కార్యకర్తలు విచ్చేసి మద్దతు తెలుపుతున్నారు. గురువారం దిగువ అబ్బవరం గ్రామానికి చెందిన నాగార్జున నాయుడు ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు గ్రామస్తులు స్థానిక మండిపల్లి భవన్లో రాంప్రసాద్ రెడ్డిని కలిసి గజమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించిన అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ అన్ని కులమతాలకు న్యాయం జరగాలన్న నియోజకవర్గ అభివృద్ధి చెందాలన్నా అది ఒక్క రాంప్రసాద్ రెడ్డి వల్లే సాధ్యమని ఏ కార్యకర్తకైనా సమస్య ఉన్న ముందు నిలిచే ఏకైక నాయకుడు రాంప్రసాద్ రెడ్డి అని గ్రామస్తులు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

గాలివీడు, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త):



గాలివీడు మండలంలోని 44 పోలింగ్ బూత్‌లలో మౌలిక వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని రాయచోటి డివిజన్ ఆర్డీఓ రంగస్వామి గురువారం సిబ్బందికి సూచించారు. మండలంలోని 44 పోలింగ్ కేంద్రాల్లోని 22 పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. తూముకుంట, వెలిగల్లు, గాలివీడు, అరవీడు, గోరాన్‌చెరువు, ఎగువ గొట్టివీడు గ్రామాల్లో 22 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తాగునీటి వసతి, విద్యుత్, మరుగు దొడ్ల సౌకర్యం అంశాలపై ఆరా తీశారు. ఆయా గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లోని పోలిం గ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులను కల్పించాలని ఈ సందర్భంగా ఆర్డీఓ అధికారులను ఆదేశించారు. భవనాలు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితరాలను పరిశీలించి సూచనలు చేశారు. ఆర్డీఓ వెంట ఇంచార్జ్ తహసీల్దార్ తిమ్మారెడ్డి, రెవెన్యూ శాఖ సిబ్బంది ఉన్నారు.

# జగనన్నను మరోసారి సీఎం చేద్దాం

### రాష్ట్రంలో మళ్లీ వైసీపీదే అధికారం

### పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి



కేవి.పల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏప్రిల్ నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని బలపరచి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చూద్దామని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి లుఅన్నారు. గురువారం మండలంలోని కరీం ఫంక్షన్ హాల్‌లో మండల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ మరో 50 రోజుల్లో ఎన్నికలు జరగ నున్నాయని రాష్ట్రంలో అన్ని సర్వే సంస్థలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాబోతుందని రిపోర్టులు వచ్చాయని తెలిపారు. సీఎం జగనన్న రెండోసారి సీఎం కావడం తథ్యమన్నారు. విబేదాలు పక్కన పెట్టి వచ్చే ఎన్నిక లకు నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని కోరారు. కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. మరోసారి వైసీపీని గెలి పించి హ్యాట్రిక్ కొట్టబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజలుకు తెలియజేయాలని సూచించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చా రు. గ్రామంలో ప్రతి కార్యకర్త ఎన్నికల వరకుప్రజలతో మమేకం కావా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధ రెడ్డి, సుధీర్‌రెడ్డి, మైనారిటీ కమిషనర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీశ్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్ నాయుడు, వైకాపా రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు సాహిత్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, జడ్పీటీసీ గజ్జల శ్రుతి శీనురెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, సర్పంచిలు ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీ జయ రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తిరుగులేని నేతలుగా...

# వైయస్ సోదరులు

# మేడా బ్రదర్స్



"రాజకీయాల్లో అదృష్టం, అవకాశం ఎపుడు ఎవరికి లభిస్తుందో ఊహించడం కష్టం. ఒక్కోసారి అదృష్టం తలుపుతట్టినా వద్దనుకుంటాం. ఆ తర్వాత కావాలనుకున్నా దొరకడం అసాధ్యం. ముఖ్యంగా రాజకీయాల్లో తరతరాలుగా కొనసాగే వారికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వంశపారంపర్యంగా రాజకీయాల్లో కొనసాగే వారికి ఈ అవకాశాలు దొరుకుతాయి. ఒకే కుటుంబంలో చట్టసభలకు ఎన్నికయ్యే అవకాశాలు అతి తక్కువగా జరుగుతుంటాయి. అయేప రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే అదృష్ట దేవత తలుపుతట్టిందంటే అది మేడా కుటుంబానికే అని చెప్పవచ్చు. సమకాలీన రాజకీయాల్లో ఉమ్మడి కడప జిల్లాలో ఒకేసారి అటు పార్లమెంట్ సభ్యునిగా ఒకరు, శాసనసభ్యునిగా మరొకరు చట్టసభలకు వెళ్లిన సంఘటన నాడు రాజకీయ దిగ్గజం వైయస్ కుటుంబానికి దక్కింది. నేడు ఊహించని రీతిలో మేడా కుటుంబానికి సాధ్యమైంది. కాదంటే నాడు కాంగ్రెస్ హయాంలో వైయస్ కుటుంబానికి సాధ్యపడగా నేడు వైసిపి కుటుంబానికి ఈ అవకాశం దక్కింది. తేడా ఏంటంటే వైయస్ సోదరులు ఇద్దరూ ప్రత్యక్ష రాజకీయాల్లో గెలుపొందారు. ఒకేసారి ఎంపీ, ఎమ్మెల్యేగా ఉన్నారు. మేడా ఫ్యామిలీలో ఒకరు ప్రత్యక్ష ఎన్నికల్లో గెలువగా, మరొకరు పరోక్ష ఎన్నికల్లో ఎన్నికయ్యారు. ఏది ఏమైనా ఒకేసారి ఎంపీ, ఎమ్మెల్యేగా మేడా కుటుంబంలో నిలిచిపోయారు."

రాజంపేట ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కాంగ్రెస్ హయాంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి తిరుగులేని నేతగా ఎదిగారు. జిల్లాలో వరుసగా ఎంపీగా విజయం సాధించారు. 1989, 1991, 1996, 1998లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఎంపీగా గెలుపొందారు. ఇదే సమయంలో ఆయన రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు శాసన సభ్యునిగా పులివెందుల నుంచి పోటీ చేసేందుకు నిలబడ్డారు. రాజశేఖర్‌రెడ్డి ఎంపీగా ఉన్న కాలంలో వైయస్ వివేకానందరెడ్డి శాసనసభ్యునిగా తిరుగులేని విజయాలు సాధించారు. వైయస్ సోదరులిద్దరూ ఈ విధంగా ఒకేసారి కాకుండా పలుమార్లు ఎంపీ, ఎమ్మెల్యేగా ఒకే కుటుంబం నుంచి ప్రాతినిథ్యం వహించారు. ఇది ఉమ్మడి కడప జిల్లాలో మరే ఇతర నేతకు సాధ్యం కాలేదు. కాగా 2019 ఎన్నికల్లో రాజంపేట వైసిపి ఎమ్మెల్యేగా మేడా మల్లికార్జునరెడ్డి గెలు పొందారు. తాజాగా మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికల్లో వైసిపి అధిష్టానం మల్లికార్జునరెడ్డికి టికెట్ ఇచ్చేందుకు పార్టీ పరిస్థితుల దృష్ట్యా నిరాకరించింది. దీంతో వచ్చే ఎన్నికల్లో మల్లికార్జున రెడ్డికి పోటీ చేసే అవకాశం చేజారింది. అయితే ఇదే పరిస్థితుల్లో మల్లికార్జున రెడ్డి సోదరుడు, ఎం.ఆర్.కె.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ అధినేత మేడా రఘు నాథ రెడ్డిని ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. శాసనసభ్యునిగా తన అన్న మాత్రమే ఉంటారనీ, తనకు వద్దని తిరస్కరించారు. ఈక్రమంలోనే మేడా కుటుంబంలో ఒకరు ఖచ్చితంగా పోటీలో ఉండాలనే అంశం తెరమీదకు వచ్చింది. అపుడే మేడా రఘునాథరెడ్డిని రాజ్యసభకు పం పేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అన్నట్లుగానే ఇచ్చిన హామీకి జగన్ కట్టుబడి వైసిపి రాజ్యసభ అభ్యర్థులుగా ముగ్గురిని ఎంపిక చేయగా అందులో రఘునాథరెడ్డికి స్థానం కల్పించారు. అదృష్టం కొద్ది వైసిపి అభ్యర్థులకు ఎలాంటి పోటీ లేకపోవడంతో ముగ్గురూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో కూడా తనకు ఈ అవకాశం లభించినా తాను సున్నితంగా తిరస్కరించా ననీ, నేడు మళ్లీ తనకు ఈ అవకాశం లభించడం అదృష్టంగా భావించడంతో పాటు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఏది ఏమైనా ఒకే కుటుంబంలో ఎంపీగా మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేగా మల్లికార్జునరెడ్డి ఎన్నికల చరిత్రలో నిలిచిపోయారు. మల్లికార్జునరెడ్డికి పదవీకాలం ఇక రెండు నెలలు మాత్రమే ఉన్నా అది పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం కాదు. ఇద్దరూ ఎన్నికైన సమయంలో పదవిలో కొనసాగడమే ప్రామాణికంగా చెప్పవచ్చు. ఏది ఏమైనా ఉమ్మడి కడప జిల్లాలో మేడా కుటుంబానికి లభించిన అవకాశం ఆషామాషీ కాదు. అంతకంటే ముఖ్యంగా ఒక ప్రాంతీయ పార్టీలో రాజ్యసభకు వెళ్లే అవకాశం సుదీర్ఘ రాజకీయాల్లో కొనసాగిన వారికే లభిస్తుంది. 2004 నుంచి క్రమంగా అంచలంచెలుగా తమ ప్రాభవాన్ని పెంచుకుంటూ మేడా సోదరులు రాజ కీయాల్లో ఎదుగుతున్నారు. తెరవెనుక రాజకీయాల్లోనే రఘునాథరెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో కూడా వైసిపిలో క్రియాశీలక నేతగా వ్యవహరించారు. 2014 ఎన్నికల్లోనూ, అంతకు ముందు కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మేడా సోదరులు చక్రం తిప్పారు. చట్టసభల్లోకి మల్లికార్జునరెడ్డి రెండుసార్లు వరుసగా విజయాలు సాధించారు. రాజంపేట రాజకీయాల్లో మూడోసారి అవకాశం దక్కిన వారు కూడా గెలిచిన చరిత్ర లేదు. అయితే దురదృష్టమేమిటంటే మూడోదఫా పోటీ చేసేం దుకు పార్టీ అధినేత జగన్ అవకాశం ఇవ్వకపోవడం సెంటిమెంటుగా రాజంపేట నియోజకవర్గంలో ప్రచారం జరుగుతోంది. రాజం పేటలో ఏ పార్టీ అభ్యర్థి గెలుపొందిన అదే పార్టీ అధికారంలోకి రావడం తప్పనిసరిగా జరుగుతోంది. మేడా సోదరులు ఉమ్మడి కడప జిల్లాలో కీలకంగా మారారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కడప పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రాజ్యసభ సభ్యునిగా ఏ ఒక్కరూ ఎన్నిక కాలేదు. మొదటిసారి రాజ్యసభ అవకాశం మేడా రఘునాథరెడ్డికి దక్కడం విశేషం.

### సంక్షేమం, అభివృద్ధి, ప్రజాసేవ

# మా గెలుపునకు సోపానాలు

### ధీమా వ్యక్తంచేసిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధి ప్రజాసేవ మరియు మానవతా హృదయంతో సహాయమే వైసిపి గెలుపుకు సోపానాలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం వార్డు కౌన్సిలర్ జయంతి ఆధ్వర్యంలో డ్రైవర్ కొట్టాలు, ఎర్రన్న కొట్టాలు తదితర ప్రాంతాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, కుమారుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ఇంటింటికి వెల్లి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని మూడవ సారి ఎమ్మెల్యేగా, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని, సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పేదలు అధికంగా ఉన్న 6వ వార్డులో డ్రైవర్ కొట్టాలు, ఎర్రన్న కొట్టాలలో వైసిపి విశేష ఆదరణ లభించిందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి, సహాయం చేసిన తీరు, త్రాగునీటి సమస్య పరిష్కరించిన విధానం, సొంతింటి కల నెరవేర్చడం వలన 80శాతం మంది ప్రజలు వైసిపికి మద్దతుగా నిలుస్తున్నారని వివరించారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రజలలో గుర్తుండిపోయేలా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా చేశారా అని ప్రశ్నించారు. అందుకే టిడిపి నాయకులకు పోటీ చేసే నైతికత కోల్పోయారని విమర్శించారు. వారు చేసిన మంచి ఏమిటో తెలిపి ఓట్లడగాలే కానీ, తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, తాను చేసిన అభివృద్ధిని ప్రస్తావించక తమకు సంబంధం లేని పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధర పెరగడం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో లేని అంశాలను తమకు ఆపాదించడం సరికాదన్నారు. చెత్తపన్ను, ఇంటి పన్ను కూడ తిరిగి పట్టణాభివృద్ధికే వినియోగిస్తారన్నారు. తాము ఒకటిన్నర సెంటులో ఇళ్లు ఇచ్చామని, టిడిపి వారు కనీసం జానెడు స్థలం కూడ ఇవ్వకపోగా తమపై పనికిరాని విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మేన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్‌చైర్మేన్ పాతకోట బంగారు మునిరెడ్డి, నాటక కళా అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పర మురళీ, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


## కస్తూర్బా అధ్యాపకుల తీరు అద్భుతం

ఆర్జెడి రాఘవరెడ్డి

4లో



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బద్వేల్ సిఐ, ఎస్ఐ

2లో


## సొంతింటి కలను సాకారం చేస్తున్న సీఎం జగన్

### కేసాపురంలో నూతన వైఎస్ఆర్ జగనన్న కాలనీ నిర్మాణానికి భూమిపూజ

### వలంటీర్లకు వందన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





చిన్నమండెం, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త):

పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలం కేసాపురం గ్రామంలోని రెడ్డివారిపల్లె క్రాస్ వద్ద నూతన వైఎస్ఆర్ జగనన్న కాలనీ నిర్మాణానికి జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి భూమి పూజలో పాల్గొన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైసీపీ నాయకుడు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డివారిపల్లె క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. చిన్నమండెం మండల కేంద్రంలో జరిగిన వలంటీర్ల వందనం కార్యక్రమంలో పాలొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్లు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఫీజురీయింబర్స్‌మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన బాటలోనే సీఎం జగనన్న నడుస్తున్నారన్నారు. రాయచోటి నియోజకవర్గంలో 20 వేల పక్కా గృహాలు మంజూరయ్యాయని, 93 జగనన్న కాలనీలు నిర్మాణమవుతున్నాయన్నారు. మండల పరిధిలోని నాల్గో ఏడాది వలంటీర్లకు వందనం గ్రామవార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర సేవారత్న సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవం చేశారు. అనంతరం దేవనాథరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీని అరికట్టేందుకు

## క్యూఆర్ సాంకేతికత : కలెక్టర్




రాయచోటి, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :

పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజిని అరికట్టడం కోసం పటిష్టమైన క్యూఆర్ సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి పరీక్షలను రాష్ట్ర ప్రభు త్వం వివిధ చర్యల ద్వారా అత్యంత పటిష్టంగా నిర్వహించడం జరుగు తోందని తెలిపారు. ప్రశ్నాపత్రాల సీల్డ్ కవనర్లను తెరిచేటప్పుడు సిసి టీవి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం, ఫ్లయింగ్ స్క్వాడ్లు వంటి అనేక చర్యల ద్వారా పరీక్షలను పటిష్టంగా నిర్వహిం చడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు ముద్రించే ప్రశ్నాపత్రాలతో క్యూఆర్ కోడ్ ముద్రించబడుతుందని, రాష్ట్రంలో పరీక్ష రాబోయే ప్రతి విద్యార్థికి ఇవ్వబోయే ప్రశ్నాపత్రంలో క్యూఆర్ కోడ్ వేరు వేరుగా ఉంటుం దని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగి, ప్రశ్నాపత్రం లీకేజి అయితే ఆ ప్రశ్నపనరతం ఏ విద్యార్థి దగ్గర నుంచి లీక్ అయిందో క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఎవరూ ప్రశ్నాపత్రం లీకేజికి పాల్పడవద్దని సూచించారు.

### ఫుడ్ పాయిజన్ కావడంతో

## అస్వస్థతకు గురైన విద్యార్థులు

వైవీయూ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



యోగివేమన విశ్వవిద్యాలయ పురుషుల వసతి గృహాల్లో బుధవారం రాత్రి భోజనం తినడం వల్ల 60 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురయ్యారు, వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురైన విద్యార్థులను రాత్రి 12 గంటల ప్రాంతంలో కడప రిమ్స్ తరలించారు. విషయం తెలుసుకున్న రాయల సీమ విద్యార్థి సమాఖ్య - రాష్ట్ర కార్యదర్శి మల్లేల జగదీష్ కడప రిమ్స్ కు చేరుకొని విద్యార్థినులను పరామర్శించి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పళ్ళు అందించారు. వారితో ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలు తెలుసుకొన్నారు వెంటనే యూనివర్సిటీలో 500మంది విద్యార్థులతో మెయిన్ గేటు ముందు మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం మూడు గంటల వరకు విద్యార్థులతో విద్యార్థి సంఘాలు కలసి ధర్నా చేశారు ఈ సందర్భంగా మల్లేల జగదీష్, స్టేట్ యూని వర్సిటీస్ కో కన్వీ నర్ నాయక్ మాట్లాడుతూ యోగివేమన విశ్వ విద్యాలయంలో విద్యారుల ప్రణాలకు బాధ్యత లేకుండా పోయిందన్నారు. యూనివర్సిటీ అధికారులు అవినీతి అక్రమా లకు పాల్పడుతూ విద్యార్థుల సంక్షేమం గాలికొదిలేశారన్నారు. గత రాత్రి వసతి గృహాల్లో విద్యార్థులకు పెట్టిన భోజనం విషం కంటే గోరంగా ఉందన్నారు. సుమారుగా 60మందికి పైగా విద్యార్థులు తీవ్ర అవస్థకు గురై వాంతులు, విరేచ నాలతో కడప రిమ్స్‌లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉన్నారన్నారు. విద్యార్థులకు పెట్టె భోజనాలులో నాణ్యత , శుభ్రత లేకపోవడం తో ఈ సమస్య వచ్చిందన్నారు. విద్యార్థులు తరచూ వసతి హాస్టల్ సమస్యలు అధికారులు వీసీ రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారన్నారు. ఇష్టా రాజ్యంగా మెస్ బిల్లులు పరీక్షా బిల్లులు పెంచుతున్నారు. భోజనం సరిగా లేదు అని విద్యార్థులు అడిగితే మీరు తినడానికి వచ్చారా చదువుకోడానికి వచ్చారా అంటూ విద్యార్థులను వార్డెన్లు బెదిరిస్తున్నారన్నారు. యూనివర్సిటీ హెల్త్ సెంటర్ లో మహిళా డాక్టరు లేక మహిళా విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఈరోజు విద్యార్థులు కొన్ని డిపార్టుమెంట్లు సెమిస్టర్ పరీక్షలు రాయాల్సిన వారు ఈ అస్వస్థతకు గురై రాయలేదు దీనికి పూర్తి బాధ్యత యుబివర్సిటీ అధికారులు వహించి రాయనివారికి తిరిగి రాసే అవకాశం కల్పించాలి అన్నారు. ఒక్క విద్యార్థి ప్రాణానికి నష్టం జరిగినా యూనివర్సిటీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తీ బాధ్యత వహించాలి అన్నారు. విద్యార్థుల సమస్యలన్ని పరిష్కరించ లేని పక్షంలో యూనివర్సిటీలో నిరాహార దీక్షలు చేస్తామని అయన అన్నారు.

## రాష్ట్ర చీఫ్ సెక్రటరీని కలిసిన మేడా సోదరులు



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాష్ట్ర చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె.యస్. జవహర్‌రెడ్డిని గురువారం రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఆయన సోదరుడు, ఎమ్మెల్యే మేడా మల్లి కార్జునరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. రఘునాథరెడ్డిని జవహర్‌రెడ్డి అభినం దించారు. వీరి వెంట ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ వేణు గోపాల్‌రెడ్డి, రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ యోగీశ్వర్‌రెడ్డి, సుండుపల్లి వైసిపి నేత శివారెడ్డి, పాలగిరి మల్లికార్జునరెడ్డి ఉన్నారు.

## బొప్పాయి పంటను పరిశీలించిన ఉద్యానవనశాఖాధికారి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఆకేపాడు గ్రామంలో బొప్పాయి పంటను ఉద్యానవన శాఖ అధికారి జి. సురేష్‌బాబు పరిశీలించారు. మండపల్లి, హస్తవరం, అచ్చనపల్లె, మేడావారిపల్లి కొత్తపల్లి గ్రామాల్లో పంటకు ఆకు ముడత తెగులు ఉన్నట్లు గమనించారు. రైతు లతో మాట్లాడుతూ పంట సాగు చేసే ముందే పొలం చుట్టూ మొక్కజొన్న పంట నాలుగు లేదా అయిదు వరుసలు సాగు చేస్తే చీడపీడలు ఆశించవని పేర్కొన్నారు. బొప్పాయి ఒకసారి సాగు చేశాక పంట మార్పిడి చేయాలన్నారు. ఆ తర్వాత మళ్లీ సాగు చేస్తే చీడపీడలు ఉండవని తెలిపారు. పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సంబేపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని నారాయణరెడ్డిపల్లె సచివా లయం సమీపంలో గురువారం ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని మల్లెల శ్రీనివాసులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నారాయణరెడ్డిపల్లి గ్రామం నారాయణ రెడ్డిపల్లి కస్పాకు చెందిన శ్రీనివాసులు తన ద్విచక్ర వాహనంలో ఇంటి వద్ద నుంచి పొలం వద్దకు వెళ్తుండగా రాయచోటి నుంచి పీలేరు వెళ్తున్న బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి మెరుగైన వైద్యం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించినట్లు వైద్యులు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దోహా ఖతార్ కమిటీ కోకన్వీనరుగా షేక్ జాఫర్

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దోహా ఖతార్ కమిటీ కో కన్వీనరుగా షేక్ జాఫర్ హుసేన్, కువైట్ కమిటీ కో కన్వీనర్‌గా షేక్ షా హుసేన్‌లను నియమించినట్లు ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్ పేర్కొ న్నారు. కడప మట్టిపెద్దపులి వీధికి చెందిన షేక్ జాఫర్ హుసేన్ దోహా ఖతార్ 15 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. కడప సాయిపేటకు చెందిన షేక్ షాహుసేన్ గత 40 సంవత్సరాలుగా వ్యాపారం చేస్తున్నారని చెప్పారు. ఇరు వురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఖతార్, కువైట్ కమిటీలలో పనిచేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. తమకు పదవులు వచ్చి నందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, సహకరించిన ఎంపీ విజయ సాయిరెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎంపీ అవినాష్‌రెడ్డి, కడప పార్ల మెంటు ఇన్ ఛార్జి కడప మేయర్ సురేష్‌బాబు, గ్లోబల్ కన్వీనర్ మేడపాటి వెంకట్, గల్ఫ్ కోకన్వీనర్ ఇలియాస్, ఖతార్ కన్వీనర్ శశికిరణ్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, గల్ఫ్ కోకన్వీనర్ గోవిందు, నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబందనలపై ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



పట్టణంలోని ఆటో డ్రైవర్లకు గురువారం ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పక యూనిఫాం ధరించాలని వాహనా నికి చెందిన అన్ని రకాల పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. రహదారి భద్రతా నియమాలు పాటించాలని నేరాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ యుగంధర్, ఎస్సై రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని అయ్యల రాజు పల్లి హరిజనవాడలో అనారోగ్యంతో బాధపడు తున్న ఇద్దరు వ్యక్తులకు గురువారం టీడీపీ యువ నాయ కుడు, ముక్కా రూపా నందరెడ్డి ఫౌండేషన్ అధినేత తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి ఆర్థిక సాయం చేశారు. కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న జెడ్డా సుబ్బ రాయుడుకు రూ.15వేలు, వెన్నముక సమస్యతో బాధపడుతున్న శివయ్యకు రూ.15 వేలు చొప్పున ఇంటి ఖర్చులకు సహాయం చేశారు. వారి కుటుంబ సభ్యు లకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో చిన్నఓరంపాడు సర్పంచ్ తనయుడు పెంచలయ్య, అయ్యలరాజుపల్లి యువ నాయకులు చింటు, రాజారెడ్డి, వంకన శివారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాదెండ్ల గౌరయ్య, కొప్పుల పాండు రంగనాథ్, వేణుగోపాల్‌రెడ్డి, ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్ పాల్గొన్నారు.

## వైవీయూ హాస్టల్ విద్యార్థినులకు బిజేపి నేతల పరామర్శ

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



కడప జిల్లా వైవీయూ హాస్టల్‌లో ఉన్న విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ వలన హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేతులు దులుపు కున్నారని బీజేవైఎం జిల్లా అధ్య క్షులు బొమ్మన విజయ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్‌కుమార్‌లు అన్నారు. వారి తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అస్వస్తతకు గురైన విద్యార్థు లకు పర్యవేక్షకులను ఏర్పాటు చేయలేదని వైవీయూ అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయు డు, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఓబులయ్య, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సాయి ఈశ్వర్, బీజేవైఎం నాయకులు వినోద్‌కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఏపీఎండీసీ సంస్థలో పని చేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పోరాట కమిటీ యూనియన్ ఆర్.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలు పరిష్కరించాలని రైల్వేకోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్షంలో చీఫ్ ప్రాజెక్టు అధికారిని మంగంపేట బ్రాంచ్ ఏపీఎండీసీ ఎండీ కి రాతపూర్వకంగా పత్రాన్ని అందజేశారు.

## బీజేపీ జెండాను, ఫ్లెక్సీని ధ్వంసం చేసిన వారిపై ఫిర్యాదు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలం గాదెల పంచాయతీకి చెందిన తల్లెంవారిపల్లె గ్రామంలో బీజేపీ జెండా ప్రధాని మోదీ ఫ్లెక్సీలను చించేసి ధ్వంసం చేసిన వారిపైన బీజేపీ నాయకులు గురువారం ఓబులవారిపల్లె పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన పని అని వారు విమ ర్శించారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పనతల సురేష్ మాట్లాడుతూ ఫ్లెక్సీలను జెండాలను చించితే ఏమొస్తుందని బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి చూడలేకనే వారు కక్షపూరితంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఈ కార్య క్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చంగల్‌రాజు, గోవర్ధన్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ వర్మ, ఓబులవారిపల్లె సీనియర్ నాయ కులు తోట శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, సుబ్బారావు, బాలసుబ్రమణ్యం, మరియు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ముక్కా సాయి వికాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండల ముక్కవారిపల్లె గ్రామానికి చెందిన ముక్కా రూపా నందరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి జన్మదినం అత్యంత వైభ వంగా నిర్వహించారు. కార్య క్రమా నికి పలువురు యువకులు పార్టీలకు అతీతంగా చేరుకొని రక్తదానం శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వరక్షమ్మ, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటరమణ, రంగయ్య, నాగేంద్ర, శంకర్, రాజు, వెంక టేష్, పాణ్యం చెన్నయ్య, చంద్ర, హరినాథ్, హరిప్రసాద్, కిరణ్ పాల్గొన్నారు.

## రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక

కమలాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



కమలాపురం తాలూకా యూనిట్ పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ అసోసి యేషన్ అధ్యక్షులుగా ఎస్.రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపా ధ్యక్షులు జార్జ్‌పాల్, జనరల్ సెక్రటరీ షబ్బీ ర్ హుసేన్, జాయింట్ సెక్రటరీ వెంకట రమణ, ట్రెజరర్ విష్ణువర్ధన్, డిస్ట్రి క్ట్ కౌన్సిలర్-1 కలీలుల్లా, 2గా వెంకట సాయి శివను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కోగటం వైస్ సర్పంచ్ నాగప్రసాద్‌రెడ్డి రాజీనామా



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కోగటం గ్రామం వైస్ సర్పంచ్ నాగప్రసాద్‌రెడ్డి శుక్రవారం రాజీ నామా పత్రాన్ని ఎంపీడీవో జ్యోతికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వైఖరికి నిరసనగానే వైసీపీ ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేసి నట్లు తెలిపారు.

## జర్నలిస్టులపై దాడులు ఖండిస్తున్నాం : సీఐటీయూ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



జగన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఫోర్త్ ఎస్టేట్‌గా పిలిచే జర్నలిస్టుల ప్రాణాలకు రక్షణ కరవైందని మరో సారి రుజువైందని సీఐటీఊ పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ స్థానిక ఎన్జీవో కార్యాలయం వద్ద తెలిపారు. సీఎం సాక్షిగా ఒక ఫొటో గ్రాఫర్‌పై విచక్షణారహితంగా దాడి చేస్తే జగన్‌కు కనపడలేదా అని సూటిగా ప్రశ్నించారు. వైసీపీ నాయకుల దాడిని ఖండించాల్సింది పోయి రెచ్చగొట్టే వ్యాఖ్య లు చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ మద్యం తాగితే విచక్షణ కోల్పోతారనడానికి రాప్తాడు సభ నిదర్శనమన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతిలపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో సీఐ టీయూ నాయకులు శేఖర్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం సోములవారి పల్లె పంచాయతీ పెన్నా నగర్ 13వ వార్డులో నిర్వ హించిన బాబు ష్యూరిటి భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమని మౌనికారెడ్డి, సోదరి హరితారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు జబీవుల్లా, 22వ వార్డు కౌన్సిలర్ మహ మ్మద్ గౌస్, కమళాపురం మజీద్, ప్రొద్దుటూరు మండల ఉపాధ్యక్షులు షరీఫ్, మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వ నాథ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, తమ్మిశెట్టి శ్రీని వాసులు, పొట్టిపాడు గంగాధర్, ప్రొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర, కిట్టు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వేణుగోపాల్, అంగడి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు బాల చరణ్‌కుమార్, నంగనూరు పల్లె రామకృష్ణ, ఆచార్ల కాలనీ వీరప్రతాప్ రెడ్డి, ఉస్మాన్ పాల్గొన్నారు.

## డా.బత్తుల స్రవంతికి అంతర్జాతీయ అవార్డు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



అసాధారణ నాయకత్వంతో వైద్య సేవలందిస్తున్న మహిళా ఆర్థో డాక్టర్లకు ఇచ్చే అంతర్జాతీయ అవార్డును దుబాయ్ నగరంలో డా.బత్తుల స్రవంతి అందు కు న్నారు. అబుదాబి నగరంలోని మెడి యార్ ఆసుపత్రిలో ఆర్థో సర్జన్‌గా పని చేస్తున్న డా.స్రవంతి కడప నగరానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పూలే సేవా అవార్డు గ్రహీత అయిన బత్తుల లింగమూర్తి కుమార్తె ఇలాం టి అవార్డులు పొందడం గర్వకారణమని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

## వైసిపి జెండాతో గెలిచిన కౌన్సిలర్ రాజీనామా చేయాలి

19వ వార్డు వైసిపి ఇన్చార్జి నీలాపురం చాన్ బాష, వార్డు ప్రజల డిమాండ్



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్ షేక్ మునీర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి కాదు వైసిపి జెండాతో గెలిచిన కౌన్సిలర్ పదవికి రాజీనామ చేయాలని 19వ వార్డు వైసిపి ఇన్చార్జి నీలాపురం చాన్ బాషా వార్డు ప్రజలు డిమాండ్ చేశారు. గురు వారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కౌన్సిలర్ షేక్ మునీర్ మున్సిపల్ ఎన్నికలకు రెండు నెలల ముందుగా కువైట్ నుండి ప్రొద్దుటూరుకు వచ్చారన్నారు. వార్డులోని వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి మునీర్ వార్డు ప్రజలకు పరిచయం లేకపోయిన 19వ వార్డు కౌన్సిలర్ వైసిపి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరియు మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డిని కోరామని గుర్తు చేశారు. వైసిపి కౌన్సిలర్‌ను గెలిపించుకోవడానికి మునీర్‌కు అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించి అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తనకు విలువ లేదని అందకే సభ్యత్వా నికి రాజీనామ చేస్తున్నట్లు చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాతో గెలిచిన కౌన్సిలర్ పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్థానిక వార్డు నాయకులు సలీం, శశిధర్ రెడ్డి, షబ్బీర్, అమీర్, బాష పాల్గొన్నారు.

## రైల్వే గేటును ఢీకొన్న గుర్తు తెలియని వాహనం



ముద్దనూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జమ్మలమడుగు రోడ్డులో గల రైల్వే గేటు అనునిత్యం ప్రతి 5 నిమిషాలకు ఒకసారి వేస్తూ ఉండ టంతో వాహణదారులు తీవ్ర ఇబ్బం దులకు గురి అవుతున్నారు. దానికి తోడు గురువారం ఉదయం గుర్తుతెలియని వాహణం ఢీ కొని ఒక గేటు విరిగి పడటంతో దాని మరమ్మత్తు కొరకు సుమారు 3గంటలు పూర్తి రహదారిని మూసి వేయడంతో ప్రజలు తీవ్ర ఇవస్థలు పడ్డారు. అటువైపు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం గ్యాస్ ఏజన్సీ ఉండటంతో రోగులు వినియోగ దారులు అనునిత్యం రద్దీగా తిరిగే మార్గం కావడంతో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించినప్పటికి 3 కిలో మీటర్ల దూరం ఉండడంతో అటుగా వెల్లలేమని, బ్రిడ్జి కింద ఉన్న పాతదారి మరమ్మత్తులు త్వర గా పూర్తి చేస్తే ఆసుపత్రికి వెల్లే వారికి సులభం అవుతుందని ప్రజలు భావి స్తున్నారు. ఇప్పటికైన రైల్వే అధికారులు స్పందించి వీలైనంత త్వరగా సమస్య ను పరిష్కరించాలని ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు.

## సమస్యల పేరుతో దోపిడి చేస్తున్న జగన్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో వివిధ రకాల పనుల పేరుతో జగన్ ప్రభుత్వం దోపిడి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విమర్శించారు. గురువారం బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గౌరమ్మకట్ట వీధి, కొప్ప రపు సుబ్బయ్య గారి వీధి, సంజీవ కొండయ్య గారి వీధి, పూల అంగళ్ళు, మెయిన్‌బజార్‌లలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ తేదేపా పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నారాయణ, సత్యనారాయణ, కట రమేష్, కోట నరసింహరావు, నటకల సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## స్టాటర్లు, కేబుల్ వైర్ల దొంగల హల్‌చల్



ఖాజీపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఖాజీపేట మండల పరిధిలో గత రెండు రోజుల నుండి రావులపల్లె, కూనవారి పల్లె, దుంపలగట్టు, పత్తూరు, నాగపట్నం ప్రాంతాల్లో ప్రాంతాల్లో మోటార్లకు సంబంధించిన స్టాటర్లు, కేబుల్ వైర్ల చోరీకి పాల్పడుతున్నారు. కాదేది చోటికి అనర్హమన్నట్లుగా ప్రాణాంతకం అని తెలిసిన అర్ధరాత్రి నుండి మొదలుకొని కోడి కూసే లోపు గప్‌చుప్‌గా దొంగలు తమ పని కానిస్తూ రైతులకు పెద్దఎత్తున

నష్టం చేస్తున్నారు. స్టాటర్లు మరియు మోటార్‌కి సంబంధించిన కేబుల్స్ కట్ చేసి దొంగలు తీసుకెళ్లడంతో పాటు మోటార్ దగ్గర వరకు కేబుల్ కట్ చేయడం వల్ల మోటార్‌కు సంబంధించిన కేబుల్స్ లోపలికి వెల్లిపోవడం

వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరు వాబిలో నుండి కేబుల్ తీయడానికి రైతులకు వేల రూపాయల్లో ఖర్చు కావడంతో పాటు కొత్త స్టాటర్లు, కొత్త కేబుల్స్ కొనడానికి రైతులకు భారంగా మారు నుంది, ఇప్పటికే వేసిన పంటల్లో కూడ తీవ్రంగా నష్టపోతున్నామని వీటిపైన పోలీసులు దృష్టి పెట్టాలని రైతులు కోరుకుంటున్నారు.

## కమలాపురంలో ప్రజాపోరు కార్యక్రమం

కమలాపురం ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా కమలాపురం నియోజక వర్గం పందిళ్లపల్లి గ్రామంలో కమలా పురం అడ్డ రోడ్డు సర్కిల్‌లో కమలా పురం మెయిన్ రోడ్డు బస్ స్టాండ్ ఏరియాలో ఉదయం నుండి మధ్యా హ్నం వరకు కార్యక్రమం నిర్వ హిం చడం జరిగింది. వల్లూరు మండలం మెయిన్ రోడ్డు, వల్లూరు గాంధీ సర్కిల్‌లో సాయంత్రం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ కన్వీనర్ గుత్తి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సతీష్ చంద్ర, రాష్ట్ర నాయకురాలు పద్మావతి భాయ్, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి లక్ష్మయ్య గారు,కిసాన్ మోర్చా నాయకులు సుబ్బారెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు గణేష్, సి. కే దిన్నే నాయకులు పాల్గొన్నారు

## బడుగు, బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం

నియోజకవర్గ ఇంచార్జి బిటెక్ రవి

పులివెందుల ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాలకు ప్రాతి నిధ్య మిచ్చే పార్టీ తెలుగు దేశం పార్టీ అని నియోజక వర్గ ఇం చార్జీ బిటెక్ రవి అన్నారు. పులి వెందుల పట్టణంలోని స్థానిక తెదేపా కార్యలయం నందు ఏర్పాటు చేసిన నియోజక వర్గ బీసిల సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిటెక్ రవి బీసీలను ఉద్దేశించి మాట్లా డుతూ తెదేపా పార్టీ పుట్టింది బడుగు బలహీన వర్గాల వారికే న్యాయం జరగడం కోసమే అని తెదేపా తోనే బీసీ లకు న్యాయం జరుగుతుంది అన్నారు. యర్రం నాయుడు,రామకృష్ణ నాయుడు వంటి ఎందరో నాయకులు తెదేపా లో 25 సంవ త్సరాల వయసు నుంచి గొప్ప రాజకీయ నాయకులుగా ఎదిగేలా చేసింది అన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. బీసీ లోని ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీ నిధులు మాత్రం జీరో అని అన్నారు.నిధులు లేని కార్పొరేషన్‌లు ఎన్ని వుంటే ఏమి లాభం అన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క బీసీ కన్న కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ వచ్చిందా అని ప్రశ్నిం చారు. కావున బీసీలు అందరూ వచ్చే ఎన్నికల్లో తెదేపా పార్టీ గెలిపించుకునేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని అన్నీ మండలాల నుంచి బీసీ నాయకులు , కార్యకర్తలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

చాపాడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని చిన్న వరదాయపల్లె, చియ్యపాడు, వి. రాజు పాళెం గ్రామాల లోని 140, 155, 156, 172 పోలింగ్ కేంద్రా లను గురువారం ఎన్నికల నమోదు అధికారి చంద్రమౌళి, తహసీల్దార్ భూషణంలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతులలో మౌళిక సదుపాయాలపై ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ ప్రవీణ్, సర్వేయర్ సాయిలత, వీఆర్వో నాగ శైలజ, మహిళా పోలీస్ భువనేశ్వరి పాల్గొన్నారు.

## సర్వేయరును సస్పెండ్ చేయాలి : జయరాజు..



సర్వేయర్ ప్రవర్తన పట్ల తాసిల్దార్‌తో మాట్లాడుతున్న జయరాజు

రాజంపేట,ఓబులవారిపల్లె,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పేదలను అనగారిన వర్గాలపై,దురుసు ప్రవర్తనతో వ్యవహరిస్తున్న ఓబులవారిపల్లి మండలం సర్వేయరు భవానిని తక్షణం సస్పెండ్ చేయాలని రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి గొంజిపల్లి జయరాజు డిమాండ్ చేశారు.గురువారం ఆయన ఓబులవారిపల్లె తాసిల్దార్ ను కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేయర్ విధులఉ,బాధ్యతలు పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తుందన్నారు.ప్రభుత్వ ఉద్యోగిగా, కుల మతాలకు,అతీతంగా బాధ్యతాయుతంగా,పనిచేయాల్సిన ఈ సర్వేయరు గతంలో ఆంగ్లేయులు భారతీయులను చూసినట్లు,చిన్న చూపుగా పేదలను,అనగారిని కులాలను,ఈ సర్వేయరు చూస్తూ,వారి పట్ల దురుసుగా ప్రవర్తించి,వారిని ఈమె ఇంట పాలేరులకంటే అద్వానంగా చూస్తుందన్నారు. ప్రజల నుంచి టాక్స్‌ల రూపంలో చెల్లించే,ప్రజాధనాన్ని జీతం రూపంలో తీసుకుంటూ ప్రజలకు సర్వెంట్ గా సేవ చేయాల్సిన ఈమె,దొంగల పట్ల పెద్దపెద్ద పోలీస్ అధికారులు నిజాన్ని రాబట్టేందుకు ఎలా బెదిరిస్తారో పేదల,దళితులను సర్వేలు చేసే స్థలాలలో ఆ విధంగా బెదిరించి,వీరిని భయభ్రాంతులకు గురిచేసి,వీరు అనుభవం,హక్కు కలిగిన భూములను కూడా,ప్యాకేజీ ఇచ్చేవారికి,బలవంతంగా తప్పుడు సర్వేలు చేసి అప్పగించడం కూడా జరుగుతుంతన్నారు. ఇప్పటికే మండలంలో పేదలు వెనుకబడిన కులాలు,అనగారిన వారికి,ఏడాదులు గడుస్తున్న సర్వేలు చేసిన దాఖలాలు లేవన్నారు.ముందే మండలంలో భూముల వ్యవహారం తారుమారుగా ఉండి అధికారులకే తలనొప్పిగా మారుతుంటే,ఈమె సర్వేతో మరింత గోల్మాల్ గా భూములు సర్వేలు ఒకరు భూములను ఒకరికి కట్టబెట్టడం అవసరమైతే ప్యాకేజీలు అందజేసిన వారికి ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్లు జారీ చేయడం కూడా జరుగుతుందన్నారు.ఈ మెచేసేతప్పుడు సర్వేలతో మండలంలో రైతులకు టోపీలు మార్చడమే కాదు,తలలే మార్చినట్లు వ్యవహారం జరుగుతుందన్నారు. ఈమె పట్ల చర్యలకు జాప్యం చేయడం మంచిది కాదని తెలియజేశారు,దీనికి ఓబులవారిపల్లి తాసిల్దార్ శేషగిరిరావు స్పందిస్తూ,ఈ సర్వేయరు వ్యవహారం పట్ల ఇప్పటికే తాను కూడా ఈమెపై వచ్చిన ఆరోపణలు,ప్రవర్తన తీరుపై,జె.సి,ఆర్డీవోకు రిపోర్టు లు పంపుతానని,ప్రస్తుతం జేసీ శిక్షణకు వెళ్లడంతో ఈమెపై చర్యలు ఉంటాయని ఆయన వివరణ ద్వారా తెలియజేశారు.

## చలో సెక్రటేరియట్ అడ్డుకోవడం దారుణం

– గుండ్లకుంట శ్రీరాములు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై పోరాడుతున్న కాంగ్రెస్ నాయ కులను అడ్డుకోవడం వారి హక్కు లను కాలరాసినట్లే అని గుండ్ల శ్రీరాములు విజయవాడ నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికలకు వెళ్తామని ఈనెల 23న వామపక్ష పార్టీల రాష్ట్ర కార్యదర్శు లతో పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల సమావేశమవు తున్నారని చర్చల తరువాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటారన్నారు. ప్రజలు కేంద్రంలో రాహుల్ నాయకత్వాన్ని కోరుకుం టున్నారని ఏపీలో ఒక జగన్ తిరిగి సీఎం అయ్యే అవకాశాలు లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు.

**పేరు మార్చుకోబడినది**

సయ్యద్ తస్‌నీమ్ (పాతపేరు) డోర్.నెం. 14/354-3, నకాస్ వీధి, కడప నగరం, వైయస్ఆర్ కడప జిల్లా ఏపీ. నా పేరు సయ్యద్ అఫిఫా తస్‌నీమ్ (కొత్తపేరు) అని పిలువబడును. గమనించగలరు.

## మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

– ఎంపీపీ నూర్జహాన్




కలికిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించాలని కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధికారులను కోరారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని పంచాయతీలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సంఘటితంగా ఉండి పంచాయతీలు అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. అదే విధంగా నవరత్నాలు, పేదలందరికి ఇళ్ల కార్యక్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులు వేగవంతం అయ్యేందుకు సంబంధిత అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. రాబోయే వేసవిలో గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని ప్రజలు మంచినీటి సమస్యలతో ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అధికారులను ఆదేశించారు. పంచాయతీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. పశువైద్యాధికారి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలలో గొర్రెలకు పసరువ్యాధి రాకుండా టీకాలు వేస్తున్నట్లు పశువైద్యాధికారి పేర్కొన్నారు. ఇప్పటికే రైతులకు గడ్డి కత్తిరించే యంత్రాలు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి మాట్లాడుతూ ఆర్‌బీకేలలో మందులు సిద్ధంగా ఉంచామని కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట నమోదు, ఈ క్రాప్, ఈకేవైసీ రైతులతో పూర్తి చేసినట్లు వ్యవసాయాధికారిణి పేర్కొన్నారు. మేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప మాట్లాడుతూ మార్చి 3న ప్రభుత్వం చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. గుట్టపాలెం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి మాట్లాడుతూ గత 2020లో పంచాయతీలలో ట్యాంక్‌ల ద్వారా సరఫరా చేసిన వాటికి ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని సర్పంచ్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తెచ్చారు. మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డి రామ్ మాట్లాడుతూ మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో గత రక్షిత మంచినీటి సమస్య ఉందని సమస్యను పరిష్కరించాలని 15వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి బోరు వేయడంతో పుష్కలంగా నీరు పడ్డాయని రక్షిత మంచినీటి బోరుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గత 3 నెలలుగా ట్రాన్స్‌కో ఏఈని కోరినా స్పందించిన పాపాన పోలేదని మండల పరిషత్ సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి అటవీశాఖ, మత్స్యశాఖ, ఆర్అండ్‌బీ అధికారులు గైర్హాజరుకావడంపై ఆ శాఖల అధికారుల పనితీరుపై ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు. తహసీల్దారు విజయకుమార్ మాట్లాడుతూ 2023 ముందు ప్రభుత్వం మంజూరు చేసిన డీకేటీ భూములకు ప్రస్తుతం ఎలాంటి ఎన్‌ఓసీ లేకుండా తహసీల్దార్ లాగిన్‌లో రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దారు పేర్కొన్నారు. గురువారం జరిగిన మండల మీట్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ మోహన్ తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రశాంత వాతావరణంలో అజెండా ప్రకారం అన్ని అంశాలను చర్చిస్తూ సమావేశం ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాకర్ల పద్మజా లోకవర్ధన్, ఏపీవో సుజాత, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ అబీద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ చక్రపాణి, హౌసింగ్ ఏఈ ఇన్‌ఛార్జి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎస్సై లీలావతమ్మ, హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్, కానిస్టేబుల్ చైతన్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దశాబ్దాల నాటి కోనేరుకు ఉపాధితో మహర్దశ




తంబళ్లపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రం నడిబొడ్డున దశా బ్దాల క్రితం టీఎన్ జమీందారుల హయాంలో శ్రీరా మాలయానికి అనుబంధం గా కోనేరును నిర్మించారు. ఈ కోనేరులో రెండు దశా బ్దాల క్రితం వరకు కార్తీక పౌర్ణమి రోజున వందలాది మంది మహిళల దినోత్సవం దసరాతో పాటు ఏ పండగ కార్యక్రమానికైనా స్వామి వారిని కోనేరులో తెప్పోత్సవం వైభవంగా జరిగేది. కాలక్రమేనా టటీఎన్ కుటుంబం పట్టణాలకు వెళ్లడం కోనేరు బాగోగులు పట్టించుకునే నాథుడు లేక అటవీ ప్రాంతాన్ని తలపిస్తోంది. ఈ కోనేటి గత వైభ వ చరిత్రను స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఉపాధి హామీ ఏపీడీ మధుబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. యుద్ధ ప్రాతిపదికన కోనేరు శుభ్రం చేయడంతో పాటు పూడికతీత పనులకు సైతం ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఏపీవో అంజనప్ప, ఇంజినీరు రామన్నలు కోనేరు శుభ్రం చేసి పనులను వేగవంతం చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, క్షేత్ర సహాయకుడు రమేష్‌లను పురమాయించారు. గత 3 రోజులుగా కోనేరు శుభ్రం చేయడానికి పెద్దఎత్తున కూలీలు తరలి రావడం పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కోనే రు శుభ్రం చేయడంపై స్థానిక ప్రజలు ఉపాధి హామీ అధికారులు, ప్రజా ప్రతినిధులను ప్రశంసించారు.

## వెలుగు మల్లమ్మ ఆలయం వద్ద భక్తులకు విశ్రాంతి భవనం

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ మధ్య భాగంలో వెలుగు మల్లమ్మ ఆలయం వద్ద భక్తులకు విశ్రాంతి భవనం నిర్మాణానికి ఓ దాత ముందుకు వచ్చాడు. ఎద్దులవారిపల్లి పంచాయతీ గౌడసానిపల్లెకు చెందిన వాటర్‌షెడ్ ఛైర్మన్ నరసింహారెడ్డి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి స్ఫూర్తితో వెలుగు మల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు విశ్రాంతి భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మహాశివుని కంటే ముందే తొలి పూజ జరుపుకునే వెలుగు మల్లమ్మ ఆలయం వద్ద విశ్రాంతి భవనం నిర్మించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు నరసింహారెడ్డి తెలిపారు. ఆయన దాతృత్వంపై మల్లయ్యకొండ ఛైర్మన్ కేఆర్ మల్‌రెడ్డి, ఈవో రమణ, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, శివ భక్తులు ప్రశంసిస్తూ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరుతున్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని మేనిఫెస్టోలో చేర్చండి

పాలెం మహేష్‌బాబు

ఒంటిమిట్టఫిభ్రవరి22ప్రభాతవార్త:

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించబోయే మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామనేహామీని చేర్చే విదంగా రాష్ట్ర నాయకత్వంపై బత్తిడి తీసుకురావాలని టిడిపి పార్టీ మండల ఆద్యక్షుడుగజ్జల నరసింహారెడ్డికి వినతి ఇచ్చినట్లు యుటిఎఫ్ జిల్లా ప్రదనకార్యదర్శి పాలెం మహేష్‌బాబు తెలిపారు.ఆయన మాట్లాడుతూఎన్నికల్లో టిడిపి పార్టీ ప్రకటించబోయె మేనిఫెస్టోలో ఓపిఎస్ విదానాన్ని పునరుద్దరిస్తూ ఆదికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం చేసే విదంగా టిడిపి పార్టీ ప్రకటించాలని వారు కోరారు.ఏ రాజకీయ పార్టీ అయితే పాత పెన్షన్ పునరుద్దరిస్తామని హామీ ఇస్తుందో వారికే రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాద్యాయులందరూ ఓట్‌ఫర్ ఓపిఎస్ అనే నినాదాం ద్వారా మద్దతు పలుకుతామని తెలిపారు ఈ కార్యక్రమంలోమండల యుటిఎఫ్ నాయకులు పెద్దరెడ్డెయ్య,మహబూబ్‌ఖాన్ తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు

మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



తొలి స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అఖిల భారత రెడ్డిసంఘాల సమాఖ్య మాజీ ఉపాధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి ఆధ్వర్యంలో బెంగుళూరురోడ్డులోని కేఎంఆర్ కాంప్లెక్స్ నందు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనుగొండ మద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా బ్రిటీష్‌వారిని ఎదురించిన తొలివీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆయన వర్ధంతిని కులమతాలకు అతీతంగా జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కార్యక్రమంలో నాయకులు రోజా నాగభూషణ రెడ్డి, తిమ్మారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పి.రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, శివకుమార్‌రెడ్డి, దినేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరిని కలిసిన జనసేన నాయకులు

మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని గురువారం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు దారం అనితలు పార్టీ కార్యకర్తలతో కలసి ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిని నియోజకవర్గంలో గెలిపించి వైకాపాకు బుద్ది చెప్పాలన్నారు. ప్రజలు మార్పు కోరుతున్నారని, జనసేన పార్టీ సిద్దాంతాలను ప్రజలకు తెలియజేయాలని వారు కోరారు. సాయంత్రం ఈశ్వరమ్మ కాలనీలో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించి జనసేన పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయిన జగదీష్‌బాబు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## మదనపల్లె డిఎస్‌పిగా ప్రసాద్‌రెడ్డి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



మదనపల్లె సబ్ డివిజన్‌లో పోలీస్ అధికారిగా గురువారం ప్రసాద్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డిఎస్‌పి కేశప్ప ఏఎస్‌పిగా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల బదిలీలలో భాగంగా ఇటావల, ఎస్ఐ, సిఐ డిఎస్‌పిలు బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో అనంతపురం అర్బన్ డిఎస్‌పిగా పనిచేస్తున్న ప్రసాద్‌రెడ్డి మదనపల్లె డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. 4

## బెంగుళూరు కంపెనీతో మిట్స్ ఎంఓయు

కురబలకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల బెంగుళూరుకు చెందిన కొరిజో ఎడ్యుటెక్ కంపెనీతో అనుబంధ ఒప్పందం కుదుర్చుకొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఆ కంపెనీ బిజినెస్ మేనేజర్ జాబ్ జోయోన్ ప్రభూకుమార్, బిజినెల్ ఈడి కన్నేటి జయప్రణయ్, మిట్స్ కళాశాలకు చెందిన వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌నాథ్‌లు ఈ ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈఎంఓయుచే కళాశాలలోని విద్యార్థులకు ఇంటర్నషిప్, ప్రాజెక్టువర్క్స్, ట్రైనింగ్‌లు, శిక్షణా తరగతులు కంపెనీచే కళాశాలలో నిర్వహించేందుకు అవకాశం కలిగినట్లు ఆయన తెలిపారు.

## ఈవిఎంలపై అవగాహన

రామసముద్రం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈవిఎంలపై తహశీల్దార్ శ్రీనివాసులు అధికారులకు ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఓటువేసే ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ వివిపిప్యాట్స్‌ల గురించి తెలుసుకోవాలన్నారు. ఓటు ఎలా వినియోగించుకోవాలన్న దానిపై ఆయన అవగాహన కల్పించారు. సెక్టేరియల్ అధికారి ఆంజినేయులు ఈవిఎంలపై వివరించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ నాగరాజు, రెడ్డప్ప, సీనియర్ అసిస్టెంట్ సర్వేయర్ నాగరాజు, ఎంఈఓ ఆంజనేయులు, విఆర్‌ఓలు, విఆర్ఏలు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలతో ఓటర్ల జాబితాపై సమీక్ష సమావేశం

ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన నిమ్మనపల్లె తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓలతో గురువారం ఓటర్ల జాబితాపై జరుగుతున్న సమావేశంను మదనపల్లె ఆర్డీఓ హరిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పలు సూచనలు, సలహాలు వివరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ బాలాజిరాజు, ఎంపిడిఓ మైథిలి, రెవెన్యూ సిబ్బంది, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## కలికిరిలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి వేడుకలు

కలికిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ధరణి హోటల్ ప్రాంగణంలో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి బ్రిటీష్‌వారిని ఎదిరించిన తీరు, ఆయన సేవలను సత్యనారాయణరెడ్డి కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్ఫూర్తితో ముందుకెళ్లాలని సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అధిక సంఖ్యలో ప్రజా సంఘం నాయకులు, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు హాజరుకావడంతో విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఆదినారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది రాంప్రసాద్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, మేడికుర్తి మాజీ ఎంపీటీసీ జనార్ధన్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## 70 కుటుంబాలు తెదేపా నుంచి వైసీపీలో చేరిక

కేవిపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్తః



మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ నుంచి 70 కుటుంబాలు గురువారం సాయంత్రం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తెదేపా నుంచి వైసీపీలో చేరారు. వీరికి ఎంపీ, ఎమ్మెల్యేలు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాదరెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, సాహిత్యరెడ్డి, హరీష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఓటరు అవగాహన సదస్సు

పీలేరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్తః



స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహన సదస్సు గవర్నమెంటు ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ నెహ్రూ యువ కేంద్రం కడప, అన్నమయ్య జిలాల్ల వారి ఆదేశాల మేరకు షీ స్వచ్ఛంద సంస్థ వారు స్థానిక తహశీల్దారు మహబూబ్‌బాషా, వాటర్‌మేనేజ్‌మెంటు ఏపీడీ నందకుమార్‌రెడ్డి గురువారం బ్యానర్ ఆవిష్కరించారని ఈసందర్భంగా షీ సంస్థ అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మీ పత్రికా ముఖంగా తెలియజేశారు. కళాశాలలో ఓటరు అవేర్నెస్ అండ్ రిజిస్ట్రేషన్ నిర్వహించారు. షీ సంస్థ అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మీ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముఖ అని నవభారత నిర్మాణంలో యువత పాత్ర కీలకమని ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటు నమోదు చేసుకుని నిజాయితీతో కూడుకున్న నాయకులను ఎన్నుకుని దేశ నిర్మాణానికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్తులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించడమే కాకుండా ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు మహబూబ్‌బాషా,రామమోహన్, సుదాకర్‌రెడ్డి, శివరామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రాయలసుధాకర్‌లు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి 50 కుటుంబాలు తెదేపాలో చేరిక

కేవి.పల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్తః



మండలంలోని తువ్వపల్లె పంచాయతీలోని 50 కుటుంబాలు నగిరిపల్లెలో తెదేపా ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. పార్టీలోచేరినవారిక కిశోర్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికిఠ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షురాలు గీతాంజలి, తెదేపా నాయకులు వెంకటరమణనాయుడు, సుధాకర్‌నాయుడు, రెడ్డిశేఖర, రమణ, వీరరాఘవులు, శివారెడ్డి,రమణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు నమోదుపై అవగాహన కార్యక్రమం

మైదుకూరు ఫిబ్రవరి 22, ప్రభాత వార్త:



భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ -నెహ్రు యువ కేంద్రం-కడప శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం ట్రస్టు మేధా డిగ్రీ కళాశాలలో ఓటర్ల నమోదు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిప్యూటి మండల తహశీల్దారు బాబ ఫక్రుద్దిన్ పాల్గొన్నారు.అనంతరము ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజాసౌమ్యంలో మహాశక్తి వంతమైన ఆయుధమని మంచి పాలకులను ఎన్నుకోవాలంటే ఓటు వినియోగించు కోవాలని చెప్పారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు ఓటుహక్కు మనదేశ జన్మహక్కు,మన ఆయుధం అని తెలియజేశారు.నిర్వహకులు మహబూబ్ బాషా విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ జాబ్ మేళా 24న

రాయచోటి, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 24న రాయచోటిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు మినీ జాబ్‌మేళా నిర్వహించున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి. హరికృష్ణ తెలిపారు. ఈ మినీ జాబ్‌మేళా ఆటోలివ్ ఇన్వెక్టర్, ఇండిగ్రిడ్ కంపెనీలు ప్రతినిధులు పాల్గొన్నారు. దీనికి విద్యార్హత ఎనీ డిగ్రీ, డిప్లమా పాస్ అయిన 18 సంవత్సరాల నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీలు, పురుషులు, అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. సెలెక్ట్ అయినా వారికి 18వేల నుండి 25వేల వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ మినీ జాబ్‌మేళాకి హాజరైయ్యే వారు, విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటాలతో ఇంటర్వ్యూకి హాజరు కావాలని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని అన్నమయ్య జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నమయ్య జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్ తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9550104260, 8897776368 నంబర్లను సంప్రదించగలరు.

## అంగన్‌వాడీలకు సమ్మె కాలపు వేతనాలు, పెండింగ్ బిల్లులివ్వాలి



రాయచోటి, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :

అంగన్‌వాడీలతో గత నెల 22న చర్చల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన అంశాలలోని ముఖ్యమైన అంశం నమ్మకాలపు వేతనం చెల్లిస్తామని చెప్పి మరో నెల అయినప్పటికి వేతనం ఇవ్వలేదని, వెంటనే సమ్మె కాలపు వేతనం ఇచ్చి అంగన్‌వాడీలను ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏవి రమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక ఎన్‌జిఓ హోం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత డిసెంబర్ 12 నుండి ఈ జనవరి 22 వరకు సమ్మె చేయగా ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపి అన్ని రకాల డిమాండ్లు నెరవేరుస్తామని చెప్పారని కొన్ని జిఓలు ఇచ్చారని, కానీ ప్రస్తుత పరిస్థితులలో సమ్మె చేసిన నాటి నుండి నేటి వరకు 2 నెలల వేతనాలు, రెండు నెలల సెంటర్ అద్దెలు, ఒక నెల కూరగాయల బిల్లులు, 2022 అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 16 నెలల ఈవెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ వర్కర్లకు హెల్పర్లకు జీతాలు 2లేదా 3 నెలల జీతం ఇవ్వకపోవడంతో పాటు సంబేపల్లిలోని దేవపట్ల శెట్టిపల్లి వర్కర్లకు 20,22 ఆగస్టు నెల వేతనం ఇవ్వలేదన్నారు. పై డిమాండ్ల అమలు విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ సానుకూలంగా స్పందించినప్పటికీ అమల్లో జాప్యం జరుగుతోందని, వెంటనే పెండింగ్ వేతనాలు బిల్లులు ఇవ్వాలని పేర్కొన్నారు. లేకపోతే ఆందోళనలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు వి. సిద్దమ్మ, సెక్టార్ లీడర్లు డి. విజయమ్మ, ఆర్. సుమలత, ఎస్. నసీబ్‌జాన్‌లు పాల్గొన్నారు.

## జి.వి సత్రం,మాచుగారుపల్లె,మీదుగా బి.మఠంకు బస్సు సర్వీస్

మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు ఆర్టీసీ డిపో నుంచి జి.వి సత్రం,మాచుగారి పల్లె, మిట్టిమాను పల్లె మీదుగా బ్రహ్మంగారి మఠమునకు బస్సు సర్వీసులు ప్రారంభించినట్లు ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జి విజయమ్మ,కంట్రోల్ ఎడిసి లక్ష్మయ్యలు పేర్కొన్నారు. మైదుకూరు నుంచి పులయ్యసత్రం,జి.వి సత్రం,మాచుగారి పల్లె మీదుగా బ్రహ్మంగారిమఠముకకు బస్సు సర్వీస్ ప్రారంభించినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు యం.నారాయణ,కె.మల్లేశ్వర రెడ్డి,ఆర్.వీర రఘువరెడ్డి,ఎంపీటిసీ సభ్యులు అన్నయ్య,ఆర్.రామ మోహన్ రెడ్డి,వై.పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## 20 మద్యం సీసాలు స్వాధీనం

దువ్వూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చింతకుంట దర్గా వద్ద గురువారం తనిఖీలో భాగంగా ఓ వ్యక్తి నుంచి 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై దేవ ప్రసాద్ తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా దర్గా వద్ద తనిఖీ చేస్తుండగా సుబ్బరాయుడు వద్ద మద్యం సీసాలు గుర్తించామని వాటి విక్రయానికి అనుమతులు లేకపోవడంతో అతనిపై కేసు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

## ఎయిడ్స్‌పై కళాజాత

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మరియు లెప్రసీ వ్యాధిపై కళాజాతను రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ విజయవాడ వారి ఆదేశాల మేరకు బుర్రకథ, పాటలతో అవగాహన కల్పిస్తూ ప్రదర్శించారు. కార్యక్రమంలో డా.జయ, ఎహెల్త్ అసిస్టెంట్ నివారణ, నియంత్రణ మండలి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నటరాజ్ బృందం తెలిపారు. కార్యక్రమంలో రాయలసీమ జానపద కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పాటల రూపంలో ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాల్య వాడ వర్ధంతి వేడుకలు

బ్రిటీష్ సామ్రాజ్యాన్ని బెంబేలెత్తించిన ఉయ్యాలవాడ



పీలేరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్తః

కలికిరి బ్రిటీష్ సామ్రాజ్య పరిపాలనకు వ్యతిరేకంగా పో రాడి వారి గుండెల్లో గుబులు పుట్టించి పరుగులెత్తించిన ఉయ్యాల వాడ నరసింహారెడ్డి అంటూ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. కలికిరి ధరణి హోటల్ ఆవరణలో రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈంసదర్భంగా రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం కడప, కర్నూలు, అనంతపురం, బళ్లారి నగరాల్లో పాలేగాళ్ల నాయకులుగా ఉండేవారని వాళ్ల పెత్తనాన్ని అణగదొక్కుతూ వారి ఆస్తులను కాజేయడానికి ప్రయత్నించిన బ్రిటీషు పాలకులపై తిరుబాటు చేసిన తొలి స్వాతంత్ర్య పోరాట సమరయోధుడని కొనియాడారు. బ్రిటీషు పాలకుల కార్యకలాపాలకు వ్యతిరేకంగా విప్లవాన్ని తీసుకొచ్చి తెలుగువారి పౌరుషాన్ని రుచి చూపించి బ్రిటీషు దురాగత దురహంకార పాలనపై సమరశంఖం పూరించిన రాయలసీమ తెలుగు ప్రథమ పౌరుడని కొనియాడారు. నరసింహారెడ్డి నల్లమల కొండలు జగన్నాద ఆలయంలో ఉన్నాడ న్న సమాచారంతో సైన్యంతో ముట్టడించి బంధించి బహిరంగంగా ఉరితీశారని, విప్లవకారులను భయ భ్రాంతులను సష్టించడానికి కోయలకుంట కోటగుమ్మంలో ఆయన తల వ్రేలాడదీశారన్నారు. ఆయన 66 గ్రామాలకు అధిపతిగా ఉండే వారని, రూపనగుడి, ఉయ్యాలవాడ, ఉప్పలూరు, గుళ్లదుర్తి, కొత్తపేట గ్రామాల్లో ఆయన నిర్మించిన కోటలు ఆయన విగ్రహాలు ఇప్పటికి దర్శనమిస్తున్నా యన్నారు. స్వాతంత్ర్య సమరయోదుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలుసంఘాల నాయకులు, వక్తలు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పులి వెంకట నారాయణరెడ్డి, తాతిరెడ్డి, జనార్ధనరెడ్డి,,నిజాముద్దీన్, వైజాగ్‌బాష, ఆనందరెడ్డి, సహదేవరెడ్డి, జనార్ధనగౌడ్, మధురెడ్డి, రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రముఖ కవి అబ్దుల్‌ఖాదర్, ఎన్, సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటర మణారెడ్డి,శేష కుమార్‌రెడ్డి, ద్వారకనాదరెడ్డి, చంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, జగన్నాదరెడ్డి, పురుషోత్తంరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులను అడిగితే కాల్చి చంపుతారా...?

– రైతులపై కేంద్ర ప్రభుత్వం దాడులు దర్మార్గం

– ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :

హక్కులను అడిగితే అన్యాయంగా రైతులను కాచ్చి చంపుతారా, సమస్యలు పరిష్కరించాలని నిరసన దుర్మార్గమని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి అన్నారు. రైతులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దర్మార్గమైన ఆలోచనలు మానుకోవాలని కోరుతూ గురువారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రాయచోటి తహశీల్దార్ జయన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రైతులందరూ అన్ని రాష్ట్రాల నుంచి కదలి వచ్చి హక్కులను ప్రభుత్వాలకు తెలియజేసేందుకు ఢిల్లీకి వచ్చిన రైతులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం చేసిన దాడిలో శివకరసింగ్ అనే రైతు చనిపోవడం, మరో 60 మంది రైతులకు గాయాలయ్యాయన్నారు. అయితే డాక్టర్ స్వామినాథన్, ప్రవేశపెట్టిన హక్కులు, సాధించుకోవాలని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులు, రైతు సంఘాలు అక్కడికి రావాలని, ప్రయత్నం చేస్తే దుర్మార్గంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ వారిపైన గ్యాస్ పైపులతో స్ప్రే చేయడం, పోలీసు వారి చేత కాల్పులు జరపడం పద్దతేనా అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా మీరు పెట్టిన పరీక్షలు అన్నిటికి కూడా పోరాటాలు చేస్తూనే ఒక వైపు రైతుల కుటుంబాలు నష్టపోతూనే హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న రైతులను గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే అతి త్వరలో సార్వత్రిక ఎన్నికల్లో రైతుల పాపాలు తగిలి కొట్టుకునే పోయే సమయం కూడా ఉందన్నారు. ఇప్పటికైనా రైతుల న్యాయమైన కోరికలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామచంద్రారెడ్డి, వెంకటేష్, గోపాల్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



గత మూడు రోజుల నుంచి వైభవంగా శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. గురువారం రాముని విగ్రహ ప్రతిష్ట, శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సమీపంలో వైభవంగా బండ లాగుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. అలాగే భకక్తులతో కోలాటం, ఆటల పాటలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు తిలకించారు. అనంతరం స్వామి వారి వారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి స్వామి వారిని దర్శించుకొని పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బందులు తొలగించాలి

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



పట్టణంలోని బ్యాంకుల వద్ద, ఆసుపత్రుల వద్ద, ఇతర రద్దీ ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీసు సబ్ డివిజనల్ అధికారి డి.మురళీధర్ తెలిపారు. ట్రాఫిక్ డ్యూటీలో ఉన్న సిబ్బంది వారి విధుల్లో నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోవు ఎన్నికల్లో అందరూ బాగా పని చేసి పోలీసు శాఖకు, జిల్లా ఎస్పీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గతంలో మట్కా నిర్వహించిన వారు ఇకపై సత్‌ప్రవర్తన కలిగి ఉండాలని లేనిపక్షంలో వారిపై కఠినంగా పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

– జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రఘురాం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



చౌకదుకాణాలకు సరఫరా చేసే నిత్యావసర సరుకులలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రఘురాం పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లెలోని నిత్యావసర సరుకుల గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామాపురం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె మండలాలకు సంబంధించి నిత్యావసర సరుకులు బియ్యం, పంచదార, అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే టేక్ హోం, రేషన్, పామాయిల్, కందిపప్పు, 3 కేజీల బియ్యం మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసే రాగిపిండి, బెల్లంపొడి తదితర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. డీలర్ల వద్ద నుంచి సకాలంలో డీడీలు కట్టించి ప్రతి నెలా 1వ తేదీ లోపు నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు అందించాలన్నారు. గోదాములలో ఎలాంటి అక్రమాలు జరిగినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో గోదాము ఇన్‌ఛార్జి మల్లికార్జునబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## దువ్వూరుకు జూ.కళాశాల మంజూరు

దువ్వూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరుకు జూనియర్ కళాశాల మంజూరైనట్లు ఎంఈవో భాస్కర్, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం పీరయ్యలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 210 ఉన్నత పాఠశాలలను హైస్కూలు ప్లస్‌టుగా మారుస్తూ జీవో విడుదల చేశారన్నారు. ఇందులో భాగంగా దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూలును జూనియర్ కళాశాలగా మార్చారన్నారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండాలని జీవోలో ఉందన్నారు. బైపీసీ, ఎంపీసీ కోర్సులు ప్రభుత్వం మంజూరు చేసిందని 2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కావడంతో ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

మైదుకూరు పిబ్రవరి 22, ప్రభాత వార్త :



మైదుకూరు నగర పాలక పరిధిలోని 19వ వార్డు శ్రీనగరం గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠఘనంగా జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో టిటిడి మాజీ చైర్మెన్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ఈయన మాట్లాడుతూ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ పూజ కార్యక్రమంలో పాల్గోనడం జరిగిందని, ఈలాంటి కార్యక్రమాలలో పాల్గోనడం వలన ఆంజనేయ స్వామి ఆశీసులు కలుగుతాయని అలాగే గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు దాసరి బాబు, బియన్.శ్రీనివాసులు, బండి రెడ్డయ్య, గోసెట్టి వెంకటరమణ, కామనూరు శ్రీనివాసులు, అమీర్ బాషా, చీలుంగారి క్రిష్ణమూర్తి, లక్ష్మీ నారాయణ, గోవిందు తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి మళ్లీ అధికారంలోకి రాబోతోంది

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



15వ వార్డ్ బాలాజీనగర్ 1వ వీధి నుండి బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రొద్దుటూరు టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, రాజుపాళెం మాజీ మండలాధ్యక్షులు శెట్టిపల్లె ప్రభాకర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, బీసీ నాయకులు నల్లబోతుల నాగరాజు, చలమయ్య, చెన్నయ్య, షబ్బీర్, ఖలీల్, షేక్ ఖాదర్‌వల్లి, జనసేన ప్రోగ్రాం కమిటి మెంబర్ జిలాన్‌బాష, బీటెక్ బాష, దాదాపీర్, మైను, మస్తాన్, సారధినాయుడు, సందీప్‌నాయుడు, జనసేన దస్తగిరి, హిదాయత్ తదితరులు పాల్గొన్నారు.

## 383 మంది రైతులకు రూ.27 కోట్లు క్రాప్ లోన్లు ఇచ్చాం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

ఎస్‌బీఐ తరుపు ఖరీఫ్, రబీ సీజన్‌లో 383 మంది రైతులకు క్రాప్ లోన్లు రూ.26కోట్లు ఇచ్చామని లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ వాణిజ్య శాఖ చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం తమ బ్రాంచ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయచోటి మిస్సా చర్చ్ వద్ద నూతనంగా నిర్మించిన బిబ్యాంక్‌లోకి మార్పు చేస్తున్నామని ఖాతాదారులు గమనించాలన్నారు.

## వైఎస్ఆర్ సిపి పాలనలో సంక్షేమ విప్లవం

వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



వైఎస్ఆర్‌సిపి పాలనలో సంక్షేమ విప్లవమంటూ వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. గురువారం పట్టణంలోని మిషన్‌కాంపౌండ్ జేసిఎం కమ్యూనిటి హాలులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన వాలంటీర్లకు పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేర్చడంలో వాలంటీర్ల కృషి అమోఘమన్నారు. ప్రజల చెంతకే పాలనను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. 2వేల జనాభా దాటిన ప్రతి వార్డుకు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి పరిపాలనను సరళీకృతం చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజల కోసం 124సార్లు బటన్ నొక్కిన ముఖ్యమంత్రికి జగన్‌కోసం రెండు సార్లు నొక్కి మళ్ళీ వైకాపా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. తొలుత పట్టణంలోని 22వ వార్డు ప్యారాన గర్‌లో సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్డు పనులు నాణ్యతగా ఉండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్‌షమీంఅస్లాం, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, కమీషనర్ ప్రమీల, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్ అజాం, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం...మళ్ళీ ఆశీర్వదించండి

ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

కురబలకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



వెనుకబడిన తంబళ్ళపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని మళ్ళీ రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని అంగళ్ళు గ్రామం బ్రాహ్మణ ఒడ్డిపల్లెలో వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూహక్కు, భూరక్షణ పథకం కింద స్వామిత్వ ఇంటిపట్టాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా ప్రతి కుటుంబానికి అన్ని విధాలుగా లబ్ది చేకూరిందని తెలిపారు. గ్రామీణాభివృద్దే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేసిందన్నారు. అభివృద్ధిని గుర్తించుకొని ఆశీర్వదించాలని కోరారు. 105మందికి పట్టాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సుబ్బారెడ్డి, ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్ ఉమాపతిరెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి భూదేవి, సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌కె.క్రిష్టారెడ్డి, ఈశ్వర్, అంజాద్‌బా షాలు, ఈశ్వర్‌రెడ్డి, ఆనంద రెడ్డి, అధికారులు, యహసానుల్లా.తహశీల్దార్ ఈశ్వర మ్మ, ఎంపిడిఓ హరినారాయణ, గ్రామసెక్రటరి, శేషగిరికుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపి కన్వీనర్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం పంపిణీ

మైదుకూరు పిబ్రవరి 22,ప్రభాత వార్త :



ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ ఆదేశాల మేరకు చైల్డ్ పండు ఇండియా ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సూచనల మేరకు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమం మైదు కూరు బిజేపి కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్, రవిబాబు, డియల్‌ఏటివో పాల్గొన్నారు. అనంతరము ఆయన మాట్లాడుతూ ఎక్యూ+మందులు క్రమం తప్పకుండా తీసుకోవాలని ఆరు నెలల కోకసారి వైరల్ టెస్టు చెయించుకోవాలని చెప్పడం జరిగింది. డిపిఎం.వి.భాస్కర్ మాట్లాడుతూ టి.బి బారిన పడకుండా జాగ్రత వహించాలని చెప్పడం జరిగింది. డా,మనోహార్ మాట్లాడుతూ ధీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు రోజు వారు చేయవలసిన ఆరోగ్య సూత్రా ల గురించి చేప్పడం జరిగింది. మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ 30మంది ధీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు పౌష్టిక ఆహారం అందించి వారికి భోజన వసతులతో పాటు ఆరోగ్యంపైన, పౌష్టిక ఆహ రంపైన కొన్ని సూచనలు చేయడం జరిగింది. వారిని ధైర్యంగా ఉండాలని చెప్పడమైనది. ఈకార్యక్రమంలో ఎస్.వల్లి, సిఎస్‌సి వారి సిబ్బంది మరియు మైదుకూరు హస్పిటల్ సిబ్బంది పాల్గోన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

– డీఈవో శివప్రకాష్‌రెడ్డి

సంబేపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:




మార్చిలో నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షల లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా అవసరమని జిల్లా విద్యా శాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం,10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభకు హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయులు చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పట్టుదలతో బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, సర్పంచ్ రామచంద్ర, ఓపెన్ స్కూలు కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, ఎంఈవో శ్రీనివాసులు, సాయి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ బుజ్జిరెడ్డి, వైసీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ లాయర్ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మార్వో, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా అధ్యాపకుల తీరు అద్భుతం

ఆర్జెడి రాఘవరెడ్డి

రాజంపేట,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేసే అధ్యాపకుల తీరు అద్భుతంగా ఉందని విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తొలిసారిగా ఆర్జెడి బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజంపేట డివిజన్లోని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కస్తూర్బా పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానంపలికారు. ఈ సందర్భంగా పుల్లంపేట కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ పాఠశాలలో చదివే హై స్కూల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారన్నారు. ఇది దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు చదువుల్లో కార్పొరేట్ స్కూల్, కాలేజీల కంటే ముందంజలో ఉండాలని సూచంచారు. ఈ పాఠశవాలలకు అన్ని వసతులు కల్పించేందుకు రీజనల్ డైరెక్టర్గా తన వంతు సహాయ సహకారాలు అన్ని విధాల అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ పాఠశాలల ఉపాధ్యాయులు ఆయన వెంట ఉండి ఘనంగా సన్మానాలు పలికారు. చిట్ వేలి, ఓబులవారిపల్లె మండలాల్లో మంగంపేట ఇతరత్రా ప్రభుత్వ పాఠశాలలతో పాటు నూతనంగా నిర్మిస్తున్న తతల్లెం వారి పల్లి పాఠశా లను కూడా ఆర్జెడి పరిశీలించారు. మంగంపేట పాఠశాలలో ఆర్‌జెడికి ఉపాధ్యా యులు గజమాలలతో సన్మానించి డిప్పులతో స్వాగతం పలికారు. ఈయన వెంట రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నాయకులు సుబ్బారెడ్డి, మురళి వెంకటరమణ, రవికుమార్లు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

సీఐ యుగంధర్, ఎస్ఐ సత్యనారాయణ

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలో గురువారం సాయంత్రం ఆంజనేయనగర్‌లోని ప్రజలకు సైబర్ నేరాలు మరియు చోరీల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అర్బన్ సీఐ యుగంధర్, ఎస్ఐ సత్యనారాయణలు స్థానిక ప్రజలతో అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ యుగంధర్, ఎస్సై సత్యనారాయణలు మాట్లాడుతూ పోలీసు చట్టాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. చోరీల పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఇళ్లలో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారు ఉంచకూడదన్నారు. ఇంటిలో ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. కొంతమంది దుండగలు ఇంటికి బీగం పడిందంటే చోరీలకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల కాలంలో సిద్దవటం రోడ్డులో ఓ షాపులో చోరీ జరిగిందని చోరీకి గురైన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మీకు లో న్ ఇస్తామంటూ మీ పాస్ వర్ చెప్పాలని గుర్తు తెలియని వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ఎట్టి పరిస్తితులలో ఎవరికీ మీ ఓటిపి చెప్పరాదన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసు చట్టాల గురించి తెలుసుకుని అత్యవసర సమయంలో పోలీసు సేవలను వినియోగించుకోవాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనా లు పెడితే గుర్తు తెలియని వ్యక్తులు వాహనాలను దొంగతనం చేస్తున్నారన్నారు. మేము ఎన్ని చర్యలు తీసుకున్నా మీ జాగ్రతలో మీరు ఉండాలన్నారు. అలాగే ప్రతి సచివాలయంలో మహిళా పోలీసు ఉన్నారని వారి సేవలను పొందవచ్చున్నా రు. అలాగే దిశ చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం పలు ప్రధాన రహదారులలో పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టి పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు.

## వైసీపీ కువైట్ కోకన్వీనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మన్నూర్ చంద్రశేఖర్‌రెడ్డిని కువైట్ కో కన్వీనరుగా నియమితులైనట్లు ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్ పేర్కొన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి గత 29 సంవత్సరాల నుంచి కువైట్‌లో ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటున్నారని గతంలో కువైట్ కమిటీ ఏర్పడినప్పుడు గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా పని చేశారని తెలిపారు. తనకు వచ్చినందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, సహకరించిన ఎంపీ విజయసాయిరెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎంపీ అవినాష్‌రెడ్డి, కడప పార్లమెంటు ఇన్‌ఛార్జి కడప మేయర్ సురేష్‌బాబు, గ్లోబల్ కన్వీనర్ మేడపాటి వెంకట్, గల్ఫ్ కోకన్వీనర్ ఇలియాస్, ఖతార్ కన్వీనర్ శశికిరణ్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, గల్ఫ్ కోకన్వీనర్ గోవిందు, నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆసరా కోల్పోయిన అనాథ పిల్లలను ఆదుకోవాలి

జాతీయ మత్స్యకార సంఘం నాయకులు బోలా నారాయణ

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



ఆసరా కోల్పోయిన అనాథ పిల్లలను ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆదుకోవాలని జాతీయ మత్స్యకార సంఘం వైస్ ప్రెసిడెంట్ బోలా నారాయణ, జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్యలు అన్నారు. గురువారం ఏపి మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్నటువంటి అనాథ పిల్లలకు స్వీట్లు, పండ్లు అందజేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా కోల్పోయిన అనాథ పిల్లలను ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆదుకోవాలని అపుడే వారు అనాథ అనే భావన కోల్పోయి మనతో పాటు సమానంగా ఉండగలుగుతారన్నారు. అనాథ పిల్లలకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని అనాథ పిల్లల బాగోగులు చూసుకుంటున్నా ఆశ్రమ నిర్వాహకురాలు దేవసుధ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణయ్య, శ్రీనివాసులు, వెంకయ్య బాబు, కందుకూరి చెన్నయ్య, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దిశ చట్టం- మహిళలకు రక్షణ కవచం

బద్వేలు ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :




దిశ చట్టం-మహిళలకు వరం లాంటిదని మహిళా పోలీసు కళ్యాణి పేర్కొన్నారు. వీరారెడ్డి కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా గుంతపల్లె గ్రామంలోని పఠశాలలో దిశ చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలందరూ తమ మొబైల్‌ఫోన్‌లో దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. ప్రస్తుత సమాజంలో ఆపదలో ఉన్న ప్రతి మహిళకు ఇది రక్షణ కవచం లాంటిదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డ మాట్లాడుతూ వేగవంతంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం దృష్ట్యా యువకులైన విద్యార్థులకు దిశ చట్టం చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ సిబ్బంది దొరస్వామినాయక్, చంద్రకళ, ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య, హైమావతి పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడా రంగాన్ని ప్రోత్సహించాలి

బ్రహ్మంగారిమఠం ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు థింకింగ్ డే సందర్భంగా జాన్ గాడెన్ పవెల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ వీరనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికోసం చక్కగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించాలని నాడు-నేడు కింద రూ.5కోట్లు ఖర్చుచేసి సుందరికరణగా తీర్చిదిద్దారని, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడంతో కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం రుచికరమైన భోజనం, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెనలాంటివి మీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అలాగే చదువుతో పాటు క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అలాగే క్రీడా రంగానికి సంబంధించి కాగ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. మార్చి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి అటు పాఠశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, కాగ్ జిల్లా సెక్రటరీ ప్రమీల, అసిస్టెంట్ సెక్రటరీ ఖాదర్‌బాష, నరసింహారెడ్డి, రీజనల్ ఇన్‌చార్జి అహ్మద్ జిల్లా కమిటి సభ్యులు, చంద్రశేఖర్‌రెడ్డి, పాఠశాల కమిటి చైర్మన్ నారాయణ, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, నారాయణ స్వామి, విద్యార్థు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

పట్టణంలోని చిన్నచౌకులో ఉన్న ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ తనిఖీ చేసి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఉంటున్న వసతి గదులను, వంటశాలను, టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు పిల్లలు ఏ ఏ తరగతులు అభ్యసిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి మణికుమారి, వార్డెన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్వతి పరమేశ్వరి కళ్యాణ మహోత్సవం

చక్రాయపేట ప్రభాతవార్త 22,



మండంలోని సురభి గ్రామ బండ్లయ్య గారి పల్లె సమీపంలో వద్దే వంక ఒడ్డున ఉన్నటువంటి సిద్దేశ్వర స్వామి ఆలయంలో మూడో రోజు పార్వతి పరమేశ్వరి కళ్యాణ మహోత్సవం వైభవం గురువారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి గ్రామం నుండి కాకుండా మండలంలోని పలు గ్రామాల నుంచి జిల్లా నుంచి పలు మండలాల నుంచి కూడా ఈ ఉత్సవాలకు భారీగా భక్తులు హాజరయ్యారు గురువారం ఉదయం నుండి యంత్ర ప్రతిష్ఠాన ప్రాత ప్రభాస్ కాలపూజ అనంతరం గుప్త పూజ ధ్వజస్తంభం దేవతాయంత్ర ప్రతిష్టాపన ప్రాణ ప్రతిష్ట మహా పూర్ణాహుతి కుసుమండలి కలశాద్వాసన దేవదర్శన మహా మంగళ హారతి తీర్థప్రసాదాలు మంచి కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ప్రాంగణం నందు కళ్యాణోత్సవం పాల్గొన్న భక్తులకు అన్నదానం సౌకర్యం కూడా సిద్దేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు భారీగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిద్దేశ్వర స్వామి వచ్చినటువంటి భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

వనితాక్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టి జ్యోతిర్మయి



బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనితాక్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టి జ్యోతిర్మయి, వాసవిక్లబ్ అధ్యక్షులు మేథాహల్ భార్గవ్‌లు అన్నారు. గురువారం ఎస్ఆర్ఎస్‌బీ కళ్యాణ మండపంలో వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో 150 మంది చిన్నారులకు స్వర్ణామృత ప్రాసనం మందును వారి చేతుల మీదుగా చిన్నారులకు డ్రాప్స్‌ను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే పిల్లలకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్వర్ణామృత ప్రాసనం డ్రాప్స్‌ను చిన్నారులకు వేయించడం పట్ల మానవదేహం యొక్క రోగ నిరోధక శక్తి, జ్ఞాపకశక్తి, స్మరణ శక్తి వీటి ద్వారా పెరుగుతుందన్నారు. ఈమందును కేవలం పుష్యమి నక్షత్రం రోజున మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు. చిన్నారులకు 21నెలల పాటు క్రమం తప్పకుండా పిల్లలకు అందించి వారి ఆరోగ్యం కోసం తల్లిదండ్రు లు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సెక్రటరీ సుధాకర , ట్రెజరర్ కనుమర్ల పూటి వినోద్‌కుమార్, వనితాక్లబ్ సెక్రటరీ పబ్బతి శ్రీదేవి, ట్రెజరర్ గొంట్ల కుమారి, మరియు చెన్నంపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బతి చక్రపాణితో పాటు పలువురు

## విద్యార్థులు తమ జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలి

– రియల్ టైం ట్రైనర్ శ్యామ్

రాయచోటి, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :




ప్రస్తుత సమాజంలోని విద్యార్థులు తమ జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని రియల్ టైం ట్రైనర్ శ్యామ్ అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం ఈటిఎల్ డెవలప్‌మెంట్ అనే అంశంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని, గమ్యాన్ని చేరడానికి అంకిత భావం, కృషి, పట్టుదల, ధనాత్మక ఆలోచన, మంచి నడవడికతో అడుగులు వేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈటిఎల్ అంశాన్ని క్లుప్తంగా వివరిస్తూ వివిధ రకాల సమాచారాన్ని సేకరించి అవసరమైన చోటకి చేర్చి సమస్యకు పరిష్కారాన్ని చూపడమే ప్రధాన ధ్యేయమని వివరించారు. ఈ అంశంపై పట్టు సాధించాలంటే ప్రధాన్, లెనెక్స్ వంటి సాఫ్ట్‌వేర్ అంశాలపై ఇంజనీర్ డేటా సైంటిస్ట్, డేటా, అనలిస్ట్, బిజినెస్ అనలిస్టుగా రాణించవచ్చునని అభిప్రాయపడ్డారు. శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధితో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకొని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని కళాశాలలో నిర్వహిస్తున్న ప్రతి అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త విలేకరులు కావలెను

వార్త దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

కడప జిల్లా
కడప కలెక్టరేట్, వల్లూరు, అట్లూరు.

అన్నమయ్య జిల్లా
పుల్లంపేట, సుండుపల్లి, వాయల్పాడు, పెనగలూరు.

సంప్రదించవలసిన చిరునామా:
వార్త ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289, 8919566086.
ఇంటర్వ్యూ తేది: 26-02-2024 (సోమవారం)